# పట్టపగలే ఇంట్లో చోరబడ్డ దొంగ నగదు చోరీ

4






ఆదివారం 17-5-2026 పేజీలు : 6



# రైతన్నకు మరింత మద్దతు

మెదక్ :

వివిధ పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతన్నల్లో సంతోషాన్ని నింపింది. పెట్టుబడులు, శ్రమకు తగిన ఫలితం రావడం లేదని, ప్రస్తుతం ఇస్తున్న మద్దతు ధరతో గిట్టుబాటు కావడం లేదని రైతన్నలు వాపోతున్న దశలో కేంద్రం తీసుకున్న నిర్ణయం ఊరట కలిగించింది. ప్రభుత్వం 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరలను ప్రకటించింది. వరికి క్వింటాల్‌కు 72 రూపాయలు, పత్తికి క్వింటాల్‌కు 557 రూపాయలు ధర పెంచింది. మొక్కజొన్న పంటకు క్వింటాల్‌కు 10 రూపాయలు మాత్రమే పెంచడం మొక్కుబడి నిర్ణయంగా భావిస్తున్నారు. ఇప్పటికే మొక్కజొన్నలు కొనేవారు లేక ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువ ధరకే ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. క్వింటాల్‌కు 10 రూపాయలు మాత్రమే పెంచడంతో మొక్కజొన్న సాగు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది.

### పత్తికి క్వింటాల్‌కు రూ. 557

ప్రస్తుతం పత్తి మీడియం రకం క్వింటాల్‌కు 7710 రూపాయల ధర ఉండగా లాంగ్ రకం పత్తికి 8110 మద్దతు ధరగా చెల్లిస్తున్నారు. ప్రస్తుతం కేంద్రం ఈ రెండు రకాలపై క్వింటాల్‌కు 557 రూపాయల మద్దతును పెంచింది. జిల్లాలో సగటున ఎకరాకు 12 క్వింటాళ్ల చొప్పున దిగుబడి సాధిస్తారు. ఆరు లక్షల క్వింటాళ్ల మేరకు దిగుబడి వస్తుంది. ప్రభుత్వం పెంచిన మద్దతు ధరతో జిల్లాకు చెందిన రైతులు 33.5 కోట్ల లబ్ధిపొందనున్నారు. మొక్కజొన్న సాగుతో ఎనిమిది లక్షల క్వింటాళ్ల దిగుబడి సాధిస్తున్నారు. క్వింటాల్‌కు 10 రూపాయల చొప్పున మద్దతు ధర పెరుగడంతో రైతులు 80 లక్షల రూపాయలు లాభపడనున్నారు. కేంద్రం పెంచిన ఈ మద్దతు ధరలతో జిల్లా రైతులకు సుమారు 135 నుంచి 140 కోట్ల రూపాయల అదనంగా లబ్ధిచేకూరనున్నది. మొక్కజొన్నకు మద్దతు ధర పెద్దగా పెరగక పోవడం, మార్కెట్‌లో ప్రతిసారి కొనేవారు లేక తక్కువ ధరకే అమ్ముకోవలసి రావడంతో రైతులు ఆ సాగును మానేసి పత్తి సాగుకు మొగ్గుచూపే అవకాశమున్నది.

### వరికి క్వింటాల్‌కు రూ. 72

జిల్లాలో వానా కాలం సీజన్‌లో మూడు లక్షలపైచిలుకు ఎకరాల్లో, యాసంగిలో 2 లక్షల 70వేల ఎకరాల్లో వరి సాగు చేస్తారు. రెండు సీజన్లలో కలిపి 13 నుంచి 14 లక్షల టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తున్నది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం సాధారణ వరి ధాన్యానికి క్వింటాల్‌కు 2,369, ఏ-గ్రేడ్ రకానికి 2,389 రూపాయలు చెల్లిస్తున్నది. ఈ రెండు రకాలపై క్వింటాల్‌కు 72 రూపాయలు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకోవడంతో జిల్లా రైతులు రెండుసీజన్లలో కలిపి సాధించే వరి దిగుబడిపై 100 కోట్ల రూపాయల మేరకు లబ్ధి పొందనున్నారు.

## అమాయక బాలిక పై అఘాయిత్యానికి
# ఒడిగట్టిన కిరాతకుడు

- -బైక్ పై జోగిపేట లో దింపుతానంటూ మాయమాటలు-నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లే ప్రయత్నం
- -సాయం కోసం అరుస్తూ బైక్ పై నుండి దూకేసిన అమ్మాయి
- -రన్నింగ్ బైక్ పైనుండి దూకడంతో అమ్మాయికి తీవ్ర గాయాలు
- -కామాంధుడిని చితకబాది, పోలీసులకు అప్పగించిన స్థానికులు
- -15నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై పాండు
- -అమ్మాయి...(17) మైనర్ కావడంతో నిందితుడిపై పోక్సో కేసు నమోదు

2 లో..

**అందోలు, మే16, (ప్రజాజ్యోతి):**

సమాజంలో రోజురోజుకూ పెరిగిపోతున్న కామాంధుల ఆగడాలకు మరో అమాయక బాలిక బలైపోయే ప్రమాదం తృటిలో తప్పింది. జోగిపేటకు వెళ్లేందుకు ఆటో కోసం వేచి ఉన్న బాలికతో మాయ మాటలు చెప్పి తన బండి పై ఎక్కించుకొని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లేందుకు యత్నించిన ఓ కిరాతకుడిని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు...



# రెండు రైస్ మిల్లులు బ్లాక్‌లిస్ట్




- ధాన్యం దిగుమతులలో మిల్లర్లు అలసత్వం వీడాలి
- -కస్టమ్ మిల్లింగ్ ఆపరేషన్స్‌లో తప్పనిసరిగా పాల్గొనాలని పలు మార్లు మిల్లర్లకు ఆదేశాలు
- - మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మిగతా 4లో...

# అమాయక బాలిక పై అఘాయిత్యానికి ఒడిగట్టిన కిరాతకుడు

-బైక్ పై జోగిపేట లో దింపుతానంటూ మాయమాటలు-నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లే ప్రయత్నం

-సాయం కోసం అరుస్తూ బైక్ పై నుండి దూకేసిన అమ్మాయి

-రన్నింగ్ బైక్ పైనుండి దూకడంతో అమ్మాయికి తీవ్ర గాయాలు

-కామాంధుడిని చితకబాది, పోలీసులకు అప్పగించిన స్థానికులు

-15నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై పాండు

-అమ్మాయి...(17) మైనర్ కావడంతో నిందితుడిపై పోక్సో కేసు నమోదు



**అందోలు, మే16, (ప్రజాజ్యోతి):**
సమాజంలో రోజురోజుకూ పెరిగిపోతున్న కామాంధుల ఆగడాలకు మరో అమాయక బాలిక బలైపోయే ప్రమాదం తృటిలో తప్పింది. జోగిపేటకు వెళ్లేందుకు ఆటో కోసం వేచి ఉన్న బాలికతో మాయ మాటలు చెప్పి తన బండి పై ఎక్కించుకొని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లేందుకు యత్నించిన ఓ కిరాతకుడిని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. **అసలేం జరిగిందంటే:**స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాదితురాలైన అమ్మాయి...(17) జోగిపేటకు వెళ్లడానికి ఆటో కోసం వేచి చూస్తుండగా.. అటువైపుగా చౌటకూర్ నుండి జోగిపేట వెళుతున్న కిరాతకుడు అమ్మాయి ఒంటరిగా ఉందని గమనించి తాను తండ్రి లాంటి వాడినని బైక్ పై జోగిపేటలో దింపుతానని నమ్మబలికాడు. సాయం వెనక దాగి ఉన్న కపట మోసాన్ని పసిగట్టలేని అమ్మాయి ఆ కిరాతకుణ్ణి గుడ్డిగా నమ్మింది. కిరాతకుడు అమ్మాయిని తన బైక్ పై ఎక్కించుకొని జోగిపేట వెల్లకుండా ఎన్ ఎచ్ 161 పై సైడ్ రోడ్డులో మాసాన్ పల్లి వైపు వెల్లాడు. తాను వెల్లాల్సింది జోగిపేటకు ఇటు కాదు అంటూ అమ్మాయి ప్రతిఘటించే ప్రయత్నం చేయడంతో అమ్మాయిని అసభ్యకరంగా తాకుతూ అరుస్తే చంపుతానంటూ భయపెట్టాడు. మాసాన్ పల్లి సమీపంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న గ్రామస్తుల సమూహాన్ని చూసి ఆ కిరాతకుడు అవతలి స్లిప్ రోడ్డులోకి తన బైక్ దిశను మల్లించాడు. అటు వైపు వడ్లు ఆరబెడుతున్న రైతులు ఉండడాన్ని గమనించిన అమ్మాయి సాయం కోసం రన్నింగ్ బైక్ నుండి కిందకు దూకేసింది. అక్కడే ఉన్న రైతులు వెంటనే స్పందించి కింద పడిన అమ్మాయిని లేపి వివరాలు అడగగా గాభరాపడుతుండటంతో స్థానికులు అమ్మాయి కుటుంబ సభ్యులకూ అటు పోలీసులకు సమాచారం చేరవేసారు. కుటుంబ సభ్యులు అమ్మాయిని సముదాయించగా జరిగిన విషయం చెప్పింది. సమాచారం తెలిసిన వెంటనే ఎస్ఐ పాండు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ జరిపి నిందితుడిని పోలీసు వాహనంలో ఎక్కించుకొని జోగిపేట పిఎస్ కు తరలించారు.

**పోక్సో చట్టం కింద కేసు నమోదు:**బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడు చౌటకూర్ కు చెందిన మొగులయ్య(35) పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. బాలికను కాపాడటంలో ధైర్యసాహసాలు ప్రదర్శించినస్థానికరైతులనుపోలీసులుప్రత్యేకంగాఅభినందించారు

**.అపరిచితులను నమ్మి మోసపోవద్దు: ఎస్సై పాండు**
:అపరిచితులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని తెలియని వారితోదూరంగాఉండడంమంచిదన్నారు.పిల్లలపట్లతల్లిదండ్రులు ఎల్లప్పుడూఅప్రమత్తంగాఉండాలని,గుర్తుతెలియని వ్యక్తులతో మాట్లాడవద్దని పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించాలని పోలీసులు సూచించారు. మైనర్లపై ఇలాంటి అఘాయిత్యాలకు ఒడిగడితే చట్టపరంగా కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

# ప్రభుత్వం రొండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలి

-గ్రామాలలో కురుమ కమిటీ హాల్ల నిర్మాణం చేయాలి

-ఉమ్మడి మెదక్ జిల్లా కురుమ సంఘం డైరెక్టర్ నవాబుగారి భూమయ్య




**అందోలు, మే 16, (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం రొండో విడత గొర్రెల పంపిణీ వెంటనే చేపట్టాలని ఉమ్మడి మెదక్ జిల్లా కురుమ సంఘం డైరెక్టర్ నవాబుగారి భూమయ్య డిమాండ్ చేశారు. అందోలు మండలం కురుమ సంఘం, గొర్రెల పెంపకందారుల సంఘాల ఆధ్వర్యంలో శనివారం సంగుపేట గ్రామంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని నిర్ణయించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి మెదక్ జిల్లా కురుమ సంఘం డైరెక్టర్ నవాబుగారి భూమయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండవ విడత గొర్రెల పంపిణీ చేపట్టాలన్నారు. మండలంలో కురుమ సంఘం కమిటీ హాలు నిర్మాణంతో పాటు గ్రామాల్లో కురుమ సంఘాల కమిటీ హాల్ల నిర్మాణాలకి నిధులు మంజూరు చేయాలన్నారు. గొర్రెలు మరియు మేకలకు 3నెలలకు ఒకసారి నట్టల మందులను ప్రభుత్వం ఉచితంగా అందజేయాలన్నారు. జీవాలకు ఇన్సూరెన్స్ కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్ నవాబుగారి భూమయ్య, అందోల్ మండల కురుమ సంఘం అధ్యక్షులు గడ్డమీది విట్టల్, కురుమ సంఘం మండల మాజీ అధ్యక్షులు బి.సంగమేశ్వర్, మండల కురుమ సంఘం యూత్ ప్రెసిడెంట్ గొరిల్లా రమేష్, ఉపాధ్యక్షులు డి రవిరాజ్, ప్రధాన కార్యదర్శి బాల మల్లేష్, సహ కార్యదర్శి డి అశోక్, కోశాధికారి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు ప్రవీణ్, పి మల్లేశం, అశోక్, గ్రామ అధ్యక్షులు బి. శివశంకర్, బి.మల్లేష్, యాదయ్యా, పత్తి వీరేశం, నారాయణ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

- సామాన్య ప్రజలపై మోయలేని భారం : కమ్యూనిస్టు నాయకుడు చిరంజీవి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 16:**
కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కమ్యూనిస్టు నాయకుడు చిరంజీవి డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పెరుగుతున్న ఇంధన ధరలు పేద మరియు మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే అనేక నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజలకు అందని స్థాయికి చేరుకున్నాయని, దీనికి తోడు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల ప్రజల జీవన వ్యయాన్ని మరింత పెంచుతోందన్నారు. ఇంధన ధరలు పెరగడంతో రవాణా ఖర్చులు అధికమై ప్రతి వస్తువు ధరపై ప్రభావం పడుతోందని తెలిపారు.సామాన్య ప్రజలు గ్యాస్ సిలిండర్ కొనలేని పరిస్థితి ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే సంఘం డివిజన్ అధ్యక్షులు నర్సింలు, మోహన్, బాలు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాసన్పల్లి మాజీ సర్పంచ్ చిట్టి కమలమ్మ అనారోగ్య కారణాలవల్ల కన్నుమూత

**కల్హే ర్.16.మే ప్రజా జ్యోతి:**



సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం కేంద్రమైన మాసన్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిట్టి కమలమ్మ శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. కమలమ్మ 2019 నుంచి 2024 వరకు మాసన్పల్లి సర్పంచ్గా గ్రామ ప్రజలకు సేవలందించారు. ఆమె మృతి పట్ల గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు..

# ప్లాస్టిక్ రహిత అడవులే లక్ష్యం

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**
పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దివ్య అన్నారు. అటవీ శాఖ, 'సేవ్ వాటర్ అండ్ నేచర్' స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కాసిలా ఫార్మ్స్ నుండి నర్సాపూర్ ఫారెస్ట్ అర్బన్ పార్క్ వరకు శనివారం ప్రత్యేక అటవీ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. రహదారి ఇరుపక్కలా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను అటవీ సిబ్బంది, స్వాన్ వాలంటీర్లు సేకరించి తొలగించారు. అనంతరం ఎఫ్ఆర్ఓ దివ్య మాట్లాడుతూ.. అడవుల్లో ప్లాస్టిక్ పడేయడం వల్ల వన్యప్రాణుల మనుగడకు ముప్పు వాటిల్లుతుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ అడవులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎఫ్ఎస్ఓలు సాయిరామ్, కరీముద్దీన్, రాజమని, శ్రీధర్, ఎఫ్బీఓ గోపాల్, అర్బన్ పార్క్ బేస్‌క్యాంప్ సిబ్బంది మరియు 'స్వాన్' సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ధాన్యాన్ని త్వరితగతిన అన్లోడింగ్ ప్రక్రియ పూర్తి
# చేయాలని మిల్లర్లను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**హవేలీ ఘనపూర్ (ప్రజా జ్యోతి) మే 16:**
హవేలి ఘనపూర్ మండలంలోని పలు రైస్ మిల్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు అన్లోడింగ్ ప్రక్రియ స్పీడ్ అప్ చేయాలని, హమాలీల కొరత లేకుండా చూడాలని, అధికారుల ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా తక్షణమే ధాన్యం దిగుమతి చేపట్టి, తూకం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అకాల వర్షాల సంభవిస్తే రైతులు తీసుకొచ్చిన ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన టార్పాలిన్లు, నిల్వ సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం అన్‌లోడింగ్‌లో ఆలస్యం జరిగితే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో తదితరులు పాల్గొన్నారు.

## శని అమావాస్య, శనీశ్వర జయంతి విశిష్టత
# మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు పోటెత్తిన భక్తులు





**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**
కొండాపూర్ మండలం మందాపూర్ లో అమావాస్య సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల మల్లికార్అమావాస్య సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు...విశేషమైన విశిష్టత గల రోజు 16వ తేదీ శనివారం... మామూలుగా అయితే ప్రతి అమావాస్యనాడు పరమశివుడిని భక్తితో ఆరాధిస్తారు. కానీ ఈ 16వ తేదీ నాడు వచ్చిన అమావాస్యకు చాలా విశిష్టత ఉంది. సమస్త లోకాలు ఎవరికి అయితే భయపడతారో ఆ మహా శనీశ్వరుడి జయంతి ఈ శనివారం నాడు వచ్చింది. మామూలుగా అయితే కూడా శనివారం నాడు నవగ్రహాలకు పూజలు చేస్తారు. శని బాధలు ఉండకూడదని ఆ శనీశ్వరుడికి తైలాభిషేకం చేస్తారు. అది అమావాస్యనాడు శనివారం కలిసి వస్తే ఆ రోజు శనీశ్వరుడికి ఇష్టమైన రోజుగా భావించి ప్రత్యేకంగా పూజలు చేస్తారు. కానీ ఈ 16వ తేదీనాడు వచ్చిన అమావాస్య మూడు విశిష్టతలతో కూడుకున్నది. శనీశ్వరుడికి ఇష్టమైన శనివారం అందులో అమావాస్య ఆపై అతని జయంతి.. ఇంకేముంది అన్ని రకాలు కలిసి వచ్చిన ఈ రోజును భక్తులు వదులుకుంటారా.. శనీశ్వర ఆలయం ఎక్కడ ఉందా అని వెతుక్కుంటూ పరుగులు పెడతారు.. అంతేకాకుండా అమావాస్యనాడు మహాశివుడికి పంచామృతాలతో అభిషేకం చేసి నైవేద్యములు సమర్పిస్తే అంతా మంచి జరుగుతుందనే నమ్మకం ఆయన భక్తులలో ఉంటుంది.

# రెండు రైస్ మిల్లులు బ్లాక్‌లిస్ట్ ధాన్యం దిగుమతులలో మిల్లర్లు అలసత్వం వీడాలి

**-కస్టమ్ మిల్లింగ్ ఆపరేషన్స్‌లో తప్పనిసరిగా పాల్గొనాలని పలు మార్లు మిల్లర్లకు ఆదేశాలు**

**-ప్రభుత్వ ఆదేశాలను పెడచెవిని పెడుతున్న మిల్లర్లు -రైతులకు తీవ్ర ఇబ్బందులు**

**- పాపన్నపేట మండలం మేసర్స్ శ్రీ సాయి లక్ష్మీ ట్రేడర్స్, రామాయంపేట్ మేసర్స్ భవాని ఇండస్ట్రీస్, పై చర్యలు**

**-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ ( ప్రజాజ్యోతి )16 మే :**
ధాన్యం దిగుమతులలో అలసత్వం వహించిన మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రతిమా సింగ్ హెచ్చరించారు రబీ మార్కెటింగ్ సీజన్ 2025-26 (యాసంగి) సందర్భంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించేం దుకు అన్ని రైస్ మిల్లర్లు పీపీసీల నుండి ధాన్యాన్ని దిగుమతి చేసుకొని కస్టమ్ మిల్లింగ్ ఆపరేషన్స్‌లో తప్పనిసరిగా పాల్గొనాలని పలు మార్లు ఆదేశాలు జారీ చేయబడ్డాయని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. కొనుగోలు కేంద్రాల ధాన్యం దిగుమతులపై కలెక్టర్ మాట్లాడుతూ కస్టం మిల్లింగ్ ఆపరేషన్లో తప్పనిసరిగా పాల్గొనాలని పలుమార్లు వెల్లడించిన మిల్లర్లు ఆ మాటలు పెడచెవిని పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని దృష్టిలో పెట్టుకుని, మేసర్స్ శ్రీ సాయి లక్ష్మి ట్రేడర్స్, పాపన్నపేట మండలం మరియు మేసర్స్ భవాని ఇండస్ట్రీస్, రామాయంపేట్ వారు పీపీసీల నుండి కేటాయిం చిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోవడం గమనించ బడినది. దీనివల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతు న్నాయి మరియు ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతుంద న్నారు. ఈ నేపథ్యంలో, సంబంధిత జి.ఓ నిబంధనల ప్రకారం పై రైస్ మిల్లులను పాడి ప్రొక్యూర్‌మెంట్ మరియు కస్టమ్ మిల్లింగ్ ఆపరేషన్స్ నుండి తక్షణ ప్రభావంతో బ్లాక్ / బ్లాక్‌లిస్ట్ చేయడం జరిగినది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆయా రైస్ మిల్లులకు ఎటువంటి ధాన్యం కేటాయింపు చేయబడవని వెల్లడించారు. అలాగే, జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటిస్తూ పీపీసీల నుండి ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, లేనిపక్షంలో సంబంధిత రైస్ మిల్లులపై కూడా కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# గోవధ నిషేధం

**-పశువులు అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు**

**- ఎస్ఐ మహమ్మద్ మోహీనుద్దీన్**




**కొల్చారం, మే 16,(ప్రజాజ్యోతి ):**
రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా కొల్చారం మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా గోవులు, దూడలు ఇతర పశువులను అక్రమంగా విక్రాయించడం, కొనుగోలు చేయడం నిషేధమని కొల్చారం ఎస్సై మహమ్మద్ మొయినుద్దీన్ తెలిపారు. శనివారం నాడు అయన మాట్లాడుతూ అనుమతి లేకుండా తరలించడం తెలంగాణ గోవధ నిషేధం మరియు పశు సంరక్షణ చట్టం, 1977 ప్రకారం చట్టరీత్యా నేరమన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి గోవుల అక్రమ రవాణా, వధ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయని ఎస్సై హెచ్చరించారు. పశువులను తరలించేవారు తప్పనిసరిగా సంబంధిత అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు వాహన తనిఖీలు రాత్రి గస్తీ నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ పరస్పర మతసామరస్యాన్ని పాటించాలన్నారు ,అనుమానస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# పట్టపగలే ఇంట్లో చోరబడ్డ దొంగ నగదు చోరీ





**టేక్మాల్ (ప్రజాజ్యోతి) మే16 :**
పట్టపగలే ఇంట్లో చోరీ జరిగిన ఘటన మండల పరిధిలోని బొడ్మట్ పల్లి లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన కొటంగారి పెద్ద లచ్చమ్మ ఇంటికి తాళం వేసి వేరే వాళ్ళ ఇంటిదగ్గర కూర్చుంది. అది గమనించిన దన్నారం గ్రామానికి చెందిన మహమ్మద్ సాబేర్ చుట్టు పక్కలంతా గమనించి ఎవరు లేని సమయంలో మిషన్ భగీరథ నల్లా పైపును కట్ చేసి దాని సహాయంతో నాగోసం తాళం సహా మొత్తాన్ని తీసి ఇంట్లోకి చొరబడి పెట్టే తాళాలు పగలగొట్టి అందులో ఉన్న 5000 రూపాయల నగదును తీసుకొని పరారవుతున్న సమయంలో చుట్టుపక్కల వారు గమనించి వెంటాడి మహమ్మద్ సాబేర్ అనే దొంగను పట్టుకునీ పోలీసులకు అప్పజెప్పారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంబులెన్స్ లో ప్రసవం,తల్లి బిడ్డ క్షేమం,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 16:**
అంబులెన్స్ లో దవఖానకు వెళుతుండగా మార్గమధ్యలో ఆడబిడ్డకు జన్మనిచ్చినఘటనశివ్వంపేట మండలంలో చోటుచేసుకుంది,శివ్వంపేట మండలం పోతుల బొగుడ గ్రామానికి చెందిన కొల్చల్మీ దివ్య కు,పురిటి నొప్పులు రాగా, కుటుంబ సభ్యులు 108 కి సమాచారం అందించారు,అంబులెన్స్ సిబ్బంది ఆమెను నర్సాపూర్ ఏరియల్ హాస్పిటల్ కి తరలిస్తుండగా నొప్పులు తీవ్రమయ్యాయి,దీంతో ఈఎంటి సాయి కిరణ్ సమయస్ఫూర్తితో వాహనంలోని సుఖ ప్రసవం చెయ్యగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది,ప్రస్తుతం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని వారిని నర్సాపూర్ ఆస్పత్రిలో చేర్పించినట్టు పైలట్ భాను ప్రసాద్ తెలిపారు,

## 30 గోవులను రక్షించిన గోరక్షక్ కార్యకర్తలు

**–గోవుల అక్రమ రవాణాపై మాసాయిపేటలో భారీ పట్టివేత**



**వెల్దుర్తి–మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) మే 16:**
మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలో శనివారం ఉదయం అక్రమంగా గోవులను తరలిస్తున్న ఓ లారీని గోరక్షక్ కార్యకర్తలు అడ్డుకుని పోలీసులకు అప్పగించారు. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వైపు తరలిస్తున్న ఈ లారీపై ముందస్తు సమాచారం అందడంతో రామంతాపూర్ హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో గోరక్షక్ బృందం అప్రమత్తమైంది.సందేహాస్పదంగా వెళ్తున్న లారీని నిలిపివేసి తనిఖీ చేయగా అందులో భారీ సంఖ్యలో గోవులు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సమాచారం అందుకున్న చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు లారీని సీజ్ చేసి, అందులో ఉన్న సుమారు 30 గోవులను సురక్షితంగా గోశాలకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పెద్ద గొట్టిముక్కలలో డ్వాక్రా మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు

**–మానవ అక్రమ రవాణా,పోక్సో చట్టాలపై అవగాహన కల్పన**




**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 16:**
శివ్వంపేట మండలంలోని పెద్ద గొట్టిముక్కల గ్రామంలో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు,మెదక్ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో,నర్సాపూర్ మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ సూచనలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాది డి.శ్రీధర్ రెడ్డి,మండల లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాది కాట్రోత్ రాజు నాయక్ హాజరై మాట్లాడారు.వారు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా,వాణిజ్య దోపిడీ నిరోధక పథకం–2015 కింద బాధితులకు అందే న్యాయ సహాయం,రక్షణ చర్యలు,ప్రభుత్వ పునరావాస అవకాశాల గురించి వివరించారు.అలాగే జాగృతి పథకం–2025లో భాగంగా "సురక్షిత్ బచ్‌పన్ -- సురక్షిత్ భవిష్య" కార్యక్రమం ద్వారా చిన్నారుల రక్షణ, పోక్సో చట్టం నిబంధనలు,బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.చట్టపరమైన సమస్యలు లేదా అవాంఛనీయ సంఘటనలు ఎదురైనప్పుడు నర్సాపూర్ మండల లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. మహిళలు తమ హక్కులను తెలుసుకుని అవసరమైనప్పుడు లీగల్ ఎయిడ్ సేవలను వినియోగించుకోవాలని కాట్రోత్ రాజు నాయక్ సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నవీన్,ఐకెపి ఏపీఎం పెంటా గౌడ్, సీసీ యాదగిరి, శివ్వంపేట మండల సూపర్వైజర్ లక్ష్మి,నర్సమ్మ, ఐకెపి జిల్లా మాజీ అధ్యక్షురాలు నవనీత,లీగల్ సర్వీస్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,డ్వాక్రా మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మనోహరాబాద్ పలు గ్రామాల కానుకొని

# టిజిఐఐసి పరిశ్రమలకు భూములు సిద్ధం

**- తూప్రాన్ మండల్ ధర్నాపూర్ గ్రామ శివారులో టిజిఐఐసి 130 ఎకరాల భూమి పరిశ్రమలకు కేటాయింపు**
**- తూప్రాన్ మండల గ్రామ శివారులో పరిశ్రమల ఏర్పాటు మనోహర మండల గ్రామాలకు ఆనుకుని ఉన్న పరిశ్రమ భూములు**
**- పరిశ్రమల ఏర్పాటు తర్వాత పక్క గ్రామాలకు ఉపాధి కలిగేనా**





**మనోహరాబాద్, మే 16 ( ప్రజా జ్యోతి ):**
మెదక్ జిల్లా తూప్రాన్ మండల్ గన్నాపురం గ్రామ శివారు మనోహరాబాద్ మండల్ గ్రామాల కానుకుని ఉండటంతో పక్క మండల ఐన తూప్రాన్ గ్రామ శివారులో టి జి ఐ ఐ సి 130 ఎకరాల భూమిని పరిశ్రమలకు ప్రభుత్వం కేటాయించింది. దీంతోపాటు పక్క మండల్ శివారు మనోహరాబాద్ గ్రామాలకు అనుకొని ఉండటంతో ఇక్కడి ప్రజలకు ఉపాధి కలుగుతుందా లేక పరిశ్రమలు స్థాపించాక రాత్రి వేళల్లో కంటిమీద కునుకు లేకుండా చేస్తాయా అనే ఆలోచనలో మనోహరాబాద్ మండలం






గ్రామాల ప్రజలు వాపోతున్నారు. తూప్రాన్ మండల శివారు కావడంతో పరిశ్రమలు స్థాపించాక పరిశ్రమల టాక్స్ బిల్లులు ఆ గ్రామాలకు వెళుతుంటే మనోహరాబాద్ మండల గ్రామాల ఆనుకొని ఉండడంతో పరిశ్రమలకు ఇబ్బందులు కలిగే అవకాశాలు ఉన్నాయని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. వీటిపై వెంటనే జిల్లా జిల్లా కలెక్టర్ పరిశ్రమల చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలతో సమీక్షించి పరిశ్రమలకు ఏర్పాటయ స్థలాలను చూసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మనోహరాబాద్ మండల్ గ్రామాల కానుకోనున్న పరిశ్రమలు ఏర్పాటు కావడంతో ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు ప్రభుత్వంపై పలు విమర్శలు చేస్తున్నారు. లేనియెడల త్వరలో గ్రామాలకు ఇబ్బందులు కదిలితే ఉద్యమాల కైనా సిద్ధం అంటున్నారు.

# రైతులు ఇబ్బందులు పడకుండా చూడండి

**-ఎంఆర్ ఓ కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ సాయి కిరణ్**

**అందోలు, మే16, (ప్రజాజ్యోతి):**
ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అందోలు మండల ఇంచార్జి ఎమ్మార్వో కు సర్పంచ్ సాయి కిరణ్ శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రజాజ్యోతితో మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు లారీలు రావడంలేదని, ఈ కారణం చేత నేరడిగుంట–మక్తగూడెం గ్రామ రైతులు వరి కొనుగోలు సెంటర్ వద్ద సకాలంలో తూకం జరగక రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోందని, ఈ సమస్యపై సంబంధిత అధికారులు



వెంటనే స్పందించి రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని ఎంఆర్వో ను కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అన్నం పెట్టే రైతన్న తాను పండించిన పంటను అమ్ముకునేందుకు అవస్తలు పడటం మంచిదికాదన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి తక్షణమే వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, ధాన్యం మిల్లులకు చేర్చేందుకు వాహనాలను పంపాలని నేరడిగుంట–మక్తగూడెం గ్రామాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## సమన్వయంతో పని చేద్దాం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

**-పార్టీల ఖతితంగా అభివృద్ధి పనులు చేపడుతాం -సర్పంచ్ యోహాన్ అధ్యక్షతన సమావేశ తీర్మానం**

**కొల్చారం (ప్రజాజ్యోతి ) మే 16 :**
స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తూ సమన్వయంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని ప్రత్యేక సమావేశంలో పాలకవర్గం తీర్మానించినట్టు సర్పంచ్ యోహాన్ తెలిపారు. వరిగుంతం పాలక వర్గం శనివారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామ అభివృద్ధిపై పలు తీర్మానాలు చేశారు. వరిగుంతం గ్రామంలో గ్రామ సర్పంచ్ యోహన్ ఉప సర్పంచ్ వీరేశం గ్రామ కార్యదర్శి వార్డు సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల జరిగిన కొన్ని సమావేశాల్లో చర్చించని అంశాల పట్ల అనవసరమైన అనుమానాలు కల్పించి లేనిపోనివి సృష్టించి పాత్రికేయులకు తప్పుడు సమాచారం అందించగా అట్టి వార్తలు వ్రాయడం పట్ల పాలకవర్గం విచారం వ్యక్తం చేసింది .కొన్ని సమావేశాలు నిర్వహించేటప్పుడు సమస్య త్వరగా పరిష్కారం అయ్యేందుకు తలుపులు మూసుకొని చేయాల్సిన అవసరం ఉంటుంది. దీనిని తప్పుగా భావించిన కొందరు గ్రామస్తులు పత్రికా ఎలక్ట్రానిక్ మీడియా వారికి తప్పుడు



సమాచారం ఇచ్చి ఆ వాస్తవాలు సృష్టించే వారికీ త్వరలో నే తగిన మూల్యం అందిస్తామని సమావేశంలో పాలకవర్గం పేర్కొంది.మా గ్రామాన్ని పార్టీల ఖతీతంగా అభివృద్ధి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇందుకు గాను మీ వంతు సహకారం అందించండి పత్రిక రంగానికి మేము ఎల్లప్పుడు రుణపడి ఉంటామని సర్పంచ్ యోహాన్, పాలకవర్గం స్పష్టం చేసింది.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, మే 16:-** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అమలుకు కార్యాచరణ ప్రణాళిక విడుదల చేసిందన్నారు.ఇందులో భాగంగా జూన్ 15 నుంచి 24వ తేదీ వరకు సంబంధిత సిబ్బంది, అధికారులకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఎన్యూమరేషన్ ఫారాల ముద్రణ తదితర ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, పూర్తి చేసిన ఫారాలను తిరిగి స్వీకరిస్తారని చెప్పారు.జూలై 24 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 28 లోగా వాటిని పరిష్కరించి, అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు వివరించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభమయ్యేలోపు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో




భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో 1200 మందికి మించి ఓటర్లు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారుల వివరాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, దివ్యాంగ ఓటర్ల నమోదుపై బూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మీడియా, సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి తప్పుడు ప్రచారాన్ని నిరోధించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరైన అడిషనల్ కలెక్టర్ సంగీత మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించనున్నట్లు, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సిబ్బంది, అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ పాండు, ఆర్డీఓ రాజేందర్, తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 16 :** నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్‌లో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 800 మందికి పైగా ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయడంతో పాటు వైద్యులు ప్రత్యేక సూచనలు అందించారు. త్వరలో అర్హులకు ఉచిత అద్దాలు కూడా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు ఆవుల రాజిరెడ్డి తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, మహిళలు, వృద్ధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సేవాభావంతో ముందుకు సాగుతున్న వీఎన్‌ఎచ్ ట్రస్ట్

**-సేవే లక్ష్యంగా డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ముందడుగు**




**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 16:** వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రజాసేవే లక్ష్యంగా వీఎన్‌ఎచ్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించింది. ఇటీవల ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ అనంతరం, ఇచ్చిన హామీ మేరకు శనివారం రోజున వీఎన్‌ఎచ్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తన తండ్రి డాక్టర్ చిప్ప నర్సింలు స్మారకార్థం శనివారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.వెల్దుర్తి వారాంతపు సంతకు వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఇకపై ప్రతి శనివారం నిరంతరం అన్నదానం నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. సేవా కార్యక్రమాలు ఇక్కడితో ఆగవని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు త్వరలో ఉచిత స్కూల్ బ్యాగులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.అలాగే మండల ప్రజల అభ్యర్థన మేరకు రాబోయే రోజుల్లో వైద్య సేవలను కూడా ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని డాక్టర్ శ్రీనివాస్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదర్శ్, ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**-నవగ్రహ పూజలు నిర్వహించి, స్వామివారికి మొక్కుబడులు సమర్పించిన భక్తులు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 16:** శనివారంతో పాటు అమావాస్య తిథి రావడంతో శివ్వంపేట మండలం గొట్టుముక్కల గ్రామం శివారులో గల శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తుల రద్దీ విశేషంగా కనిపించింది. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమావాస్య మరియు శనివారం కలిసివచ్చిన సందర్భంగా భక్తులు నవగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించి తమ కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు,శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం తమ మొక్కుబడులను స్వామివారికి సమర్పించుకున్నారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా-"జై హనుమాన్ -- జై శ్రీరామ్" నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ఆంజనేయస్వామి కృపతో తమ కోరికలు నెరవేరాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసి దర్శనం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు.భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.